# మారబోయిన సత్యనారాయణ యాదవ్ 25వ వర్ధంతిని నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్





హైదరాబాద్, డిసెంబర్12వుదయం (ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీదు బండలో ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ సత్యనారాయణ యాదవ్ 25వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ తో కలిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తూ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ తన కంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న మానవీయమూర్తని ఆయన అన్నారు. ఆయన మరణించి 25 సంవత్సరాల అయినా ఆయన తలచిన సేవా కార్యక్రమాలు ఇప్పటికీ కొనసాగిస్తున్నామని ఆయన కుమారుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ అండదండలతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నాన్నగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. అంతేకాకుండా పేదలకు అండదండగా ఉంటూ ప్రజాసేవ చేయడమే తన జీవిత లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మసీదు బండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పెద్ద ఎత్తునఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్12వుదయం (ప్రతినిధి): శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోగల నానక్ రామ్ గూడ, నేతాజీ నగర్ లో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్రామ్ గూడాలో 59 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణమవుతున్న సిసి రోడ్లను పరిశీలించడం జరిగిందని అంతేకాకుండా నేతాజీ నగర్ లో 30 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు.



పనులను తురితిగతిన పూర్తి చేసి ప్రజలకు సీసీ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించడం జరిగిందని ఆయన అన్నారు. నాణ్యతా ప్రమాణాలు విషయంలో రాజీ పడకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనలో రాజీ లేకుండా పనులను పారదర్శకంగా పూర్తి చేయటానికి ప్రజా ప్రతినిధిగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. కాలనీలలో వచ్చే సమస్యలను తమ దృష్టికి, అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, కైలాస్ సింగ్, మాజీ కౌన్సిలర్ ప్రకాష్ సింగ్, శ్రీకాంత్ రెడ్డి, లోకేందర్ రెడ్డి, సుమన్, బబ్లు సింగ్, విశాల్ సింగ్, శివరాజ్ సింగ్, సునీల్ సింగ్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు ప్రారంభం

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12(వుదయం ప్రతినిధి) మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు ప్రారంభం అవుతున్నాయి అని త్వరలో మరికొన్ని సర్వీసులు మీ సేవా లో జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలి ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు కొత్తగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి 6 రకాల సర్వీసులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి 2 రకాల సర్వీసులు మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుండి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు 1.గ్యాప్ సర్టిఫికేట్ (రెవిన్యూ),2.నేమ్ చేంజ్ ఆఫ్ సిటిజెన్ (రెవిన్యూ),3. లోకల్ కాండిడేట్ సర్టిఫికేట్ (రెవిన్యూ),4. మైనారిటీ సర్టిఫికేట్ (రెవిన్యూ),5. సర్టిఫికేట్ పునః జారీ (ఆదాయం %ం% కులం) (రెవిన్యూ),6. క్రీమీ లేయర్ %ం% నాన్-క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (రెవిన్యూ),7. సీనియర్ సిటిజెన్ మెయిన్టనేన్సు మోనిటరింగ్ సిస్టం అప్లికేషను (డబ్ల్యూ, సి, డి, %ం%సి ఎస్),8. వన్యప్రాణులచే చంపబడిన మానవ/పశువులకు పరిహారంనకు అప్లికేషను (ఫారెస్ట్),9. సమిల్ /టింబర్ డిపో ఫ్రెష్ %ం% రెన్యువల్ కు అప్లికేషను (ఫారెస్ట్)సేవలను జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మీ సేవా సెంటర్ కి వచ్చిన ప్రతి సిటిజెన్ కి నూతన సర్వీసుల గురించి అవగాహన కల్పించాలని మీ సేవా ఆపరేటర్లని ఆదేశించారు. ఎలాంటి తప్పులు లేకుండా అప్లికేషను చేయాలని, ప్రతి ఒక్క మీసేవా సెంటర్లో సిటిజెన్ చార్టర్ , మీసేవ ఫ్లెక్సీస్, స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరకాస్తుదారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువగా తీసుకున్నట్లయితే చర్యలు తీసుకుంటామని మీసేవా కేంద్రాల యజమానులను హెచ్చరించారు.

# తపస్ ధర్నా దీక్ష విజయవంతం చేయండి..




(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు, పి ఆర్ సి, పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తపస్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్ కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్ కోరారు. గురువారం బిచ్కుంద డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత ఆ పాఠశాల లో ధర్మాగ్రహ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ తపస్ ఆధ్వర్యంలో అంచలంచలుగా డిమాండ్లు కొరకై ధర్నాలు చేశామని ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బిచ్కుంద మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల సందీప్ జిల్లా ఉపాధ్యక్షులు వేద్ ప్రకాష్, జిల్లా కార్యదర్శి రచ్చ శివకాంత్, రాజ్ కుమార్, సంఘమేశ్వర్, ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్, ప్రతాప్ సింగ్, మనోహర్, వైజయంతి మాల, బ్రహ్మం, అన్సార్ ఘోరి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# అదానీ లంచాలపై చర్చించాలి

న్యూఢిల్లీ: పార్లమెంటు సమావేశాల్లో అదానీ ముడుపుల వ్యవహారంతోపాటు పలు అంశాలపై ప్రతిపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. దీంతో ప్రతిపక్ష సభ్యులకు, బీజేపీకి మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. మరోవైపు పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ నేతలు 'అదానీ' అంశంపై చర్చ జరపాలంటూ వినూత్న రీతిలో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం పార్లమెంటు ఆవరణలో నిలబడి సభలకు హాజరవుతున్న బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం, గులాబీలు అందించారు. ఆ సమయంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అక్కడకు రావడంతో రాహుల్‌గాంధీ వేగంగా వెళ్లి ఆయన చేతికి త్రివర్ణ పతాకం, గులాబీ అందజేశారు. అయితే రక్షణ మంత్రికి రాహుల్ గాంధీ గులాబీ ఇవ్వడం పట్ల అందరూ ఆసక్తిగా వీక్షించారు. కాగా జాతీయ జెండా, గులాబీలతో నిరసన తెలపడంపై ప్రతిపక్ష నేతలు వివరణ ఇచ్చారు. ఇతర విషయాల కంటే దేశం చాలా ముఖ్యమైనదని బీజేపీ నేతలకు తెలియజెప్పేందుకే వారికి జాతీయ జెండాలు ఇచ్చినట్టు తెలిపారు. 'అదానీ' అంశంపై పార్లమెంటులో చర్చకు కాంగ్రెస్ పట్టుబడుతుండగా, కాంగ్రెస్-సోరోస్ సంబంధాలను బీజేపీ తీసుకొస్తోంది. దీంతో సభా కార్యక్రమాలు సజావుగా ముందుకు సాగడం లేదు. ఉభయ సభలూ వాయిదాల పర్వం తొక్కాయి.

# వయోధికులకు మరిన్ని సేవలు...

## దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకురాలు శైలజ




కోరుట్ల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో గడచిన పదేళ్లలో వయోధికుల సంఖ్య అరకోటికి చేరుకుందని రాష్ట్ర దివ్యాంగుల వయోధికుల సంక్షేమ శాఖ సంచాలకురాలు బి శైలజ అన్నారు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ 9వ ఆవిర్భావ దినోత్సవం 2025 డైరీ ఆవిష్కరణ వేడుకలు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శైలజ మాట్లాడుతూ కేరళ కు వెళ్లి అక్కడ ఆమలవుతున్న హెల్ప్ లైన్ సేవలను అధ్యయనం చేసి రాష్ట్రంలోను ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు మాట్లాడుతూ వయోధికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు పురుష వయోధికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి సౌకర్యం ప్రత్యేక వయోధికుల సంక్షేమ శాఖ ఏర్పాటు వయోధికులకు ప్రభుత్వ ఎయిడెడ్ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు వయోధికులకు ప్రత్యేక హెల్ప్ లైన్ నిర్వహన,అన్ని నగరాల్లో పట్టణాల్లో గ్రామాల్లో వయోధికుల డే కేర్ సెంటర్ల ఏర్పాటు హైదరాబాద్ జిల్లా కేంద్రాల్లో సీనియర్ సిటిజన్ల భవనాల నిర్మాణంకు స్థలాలు నిర్మాణాలకు నిధులు కేటాయించాలని ప్రభుత్వంను కోరారు హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి గురువారం వయోధికులకు ఉచిత న్యాయ సలహా సేవలు అందిస్తామన్నారు మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి ఓయూ విశ్రాంత ఆచార్యులు మానస చెన్నప్ప అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ నర్సయ్య రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి రాజ్ మోహన్ రాజయ్య చిలుక గంగారాం అల్లూరి బాపు రెడ్డి 33 జిల్లాల డివిజన్ల మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

# షార్ట్ ఫిలిం షూటింగ్ ని ప్రారంభించిన - కల్లూరి మల్లేశం



యాదాద్రి భువనగిరి/ తుర్కపల్లి : డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) :చౌటుప్పల్ పట్టణంలో ఈనెల 15వ తేదీన జరుగుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా మహాసభ జయప్రదం కోరుతూ తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో పత్తిపాటి రామణాకర్ దర్శకత్వంలో తీసుతున్న షార్ట్ ఫిలిం ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ నిర్వహించే ఈ ఈ నెల 15వ తేదీన జరిగే బహిరంగ సభలో ప్రజలు ,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆధునిక కాలంలో ప్రజలను ,యువతను చేరుకోవడం కోసం షార్ట్ ఫిలిం ని తీసుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ,మండల నాయకులు కొక్కొండ లింగయ్య , తలారి మాతయ్య ,తుటి వెంకటేశం ,కోట నాగరాజు ,మంత్రి నరసింహ, కోట బిక్షపతి ,సిహెచ్ దానయ్య ,భగవంతు, బాలయ్య, లక్ష్మి ,భారతమ్మ ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# చలో హైదరాబాద్ తరలి వెళ్లిన అంగన్వాడీ యూనియన్ సభ్యులు



..(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ ప్రాజెక్టు పరిధిలోని పుల్కల్, బిచ్కుంద సెక్టార్లలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లతో కలిసి గురువారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీ, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న సమస్యలను తీర్చకపోతే పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకోలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు...

# దిగ్విజయంగా ముగిసిన సీఎం కప్ పోటీలు







(గద్వాల డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి) ధరూర్ మండల స్థాయి సీఎం కప్ పాటల పోటీలు 11 12 తేదీలలో ధరూర్ మండల హెడ్ క్వార్టర్ లోని హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించబడిన సీఎం క్రీడా పోటీలు కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ పాటల పోటీలు ఘనంగా ముక్యాయి వాలీబాల్ ఉమెన్స్ ఫస్ట్ ప్రైజ్ ధరూర్ సెకండ్ ప్రైజ్ ఉపేర్ కబడ్డీ ఉమెన్స్ ఫస్ట్ ధరూర్ సెకండ్ రేవులపల్లి కోకో ఉమెన్స్ ఫస్ట్ ధరూర్ సెకండ్ రేవులపల్లి కోకో మెన్స్ ఫస్ట్ ప్రైజ్ సెకండ్ ఉపేర్ కబడ్డీ మెన్స్ ఫస్ట్ ప్రైజ్ ఫుట్వేర్ సెకండ్ ధరూర్ వాలీబాల్ ఫస్ట్ మార్లబీడు సెకండ్ ధరూర్ ముగింపు కార్యక్రమంలో జిహెచ్ఎం ప్రతాపరెడ్డి గారు ఎంపీడీవో ఎంపీఈఓ ఎంఈఓ రవీంద్ర బాబు గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాసులు రేవుల పల్లె పిడి నగేష్ బాబు ఉపేర్ పిడి వెంకట్ రాములు మార్లబీడు పిడి ఉమాకాంత్ పాల్గొన్నారు

# సాగునీటి కాలువలను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి




యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) :తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామం వద్ద కొండపోచమ్మ సాగర్ నుండి కాలువల ద్వారా వచ్చే నీటిని కొండాపూర్ గ్రామం వద్ద మోటార్ పంపులు ఏర్పాటు చేసి వాటి ద్వారా కొండాపూర్, తిరుమలాపూర్, వీరారెడ్డిపల్లి , కోనాపురం , ఇబ్రహీంపురం గ్రామాల లో గల చెరువులను నింపడానికి చేస్తున్న పనులను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పరిశీలించారు. అందులో భాగంగానే జెసిబి లతో కాలువ లో మొలిచిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ వాటిని పునరుద్ధరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి తిరుమలాపూర్ తాజా మాజీఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ ,తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సాయి చారి ,కొండాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్నె దుర్వాసులు, జహంగీర్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో నూతన వెంకటేశ్వర రైస్ మిల్లును ప్రారంభించి అనంతరం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు నాగుల పేట మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు

## సిఎమ్ కప్ ముగింపు కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్ షావలి ఆచారి



అలంపూర్ డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో సంవత్సరం పూర్తయిన సందర్భంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడా ముగింపు కార్యక్రమాలకు కాంగ్రెస్సి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, 15వ వార్డు కౌన్సిలర్ రాణమ్మ హాజరైనారు. అయిజ మండల కేంద్రంలోని మండల స్థాయి సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులు ఎంఈఓ రాములు, ఎంపీడీవో వెంకటయ్య, ఎమ్మార్వో జ్యోతి దాదాపు మూడు రోజులపాటు 12 గ్రామాల విద్యార్థిని విద్యార్థులతో ఈ క్రీడలు నిర్వహించి మండల స్థాయి సెలక్షను నిర్వహించడం జరిగింది. దాదాపు 100 మంది విద్యార్థిని, విద్యార్థులు ఇక్కడ సెలెక్ట్ అయి గద్వాలలో 16వ తారీకు నుండి జరగబోయే జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ఎమ్మార్వో, ఎంఈఓ, ఎంపీడీవో తెలియజేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో గ్రామస్థాయిలో నిర్వహించి మట్టిలో మాణిక్యాల లాంటి క్రీడాకారులను పైకి తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం పని చేయడం చాలా సంతోషంగా ఉందంటూ అధికారులు మాట్లాడడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ నేను ఒక నేషనల్ క్రీడాకారుడిగా, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొన్న అనుభవంతో ఇటువంటి క్రీడలను ప్రభుత్వం ఎంకరేజ్ చేయడం వల్ల మారుమూల గ్రామాల నుండి అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసే అర్హతను పొందడానికి ప్రభుత్వం ఒక మంచి అవకాశాన్ని కల్పించింది. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నటువంటి ముగ్గురు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మరోసారి ఇటువంటి క్రీడలు నిర్వహిస్తే ఏ కార్యక్రమానికైనా తన వంతు సహాయాన్ని ప్రభుత్వం తరపున నా తరపున అందిస్తానని అధికారులకు విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని స్కూళ్ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లు సర్వే పరిశీలన... మున్సిపల్ కమిషనర్ టి మోహన్



మెట్ పల్లి డిసెంబర్ 12 (వుదయం విలేకరి) మెట్ పల్లి పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ 4వ 4వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించడం జరిగిందని ఇల్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తు ఆధారంగా మున్సిపల్ సిబ్బంది ఇందిరమ్మ ఇండ్ల సర్వే పగడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఇందిరమ్మ పథకం కింద పూర్తి స్థాయి అర్హత ఉన్నవారికి నిరుపేద కుటుంబాలకు ఇండ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపారు ఈకార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మెప్మా టిఎంసి సోమిడి శివ వార్డ్ ఆఫీసర్స్ గజేందర్ నవీన్ ప్రగతి ప్రజలు పాల్గొన్నారు

## ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి.



కరీంనగర్ టౌన్ డిసెంబర్ 12 (వుదయం) పట్టభద్రుల గొంతుక కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి .నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని శాతవాహన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులకు అన్ని రంగాలలో చేయూతనిచ్చి వారిని అగ్రగామిగా నిలుపుతానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి సైతం తాను తోడ్పాటును అందిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాలనీవాసులు,మహిళలు,పట్టభద్రులు, అధిక సంఖ్యలో పాల్గొని వారిని ఆత్మీయంగా సత్కరించారు.

## సీఎం కప్పు గెలిసిన లకుడారం యువకులు



కుకునూర్ పల్లి డిసెంబర్ 12/వుదయం:ఈరోజు కొండపాక మండలం వేద ఇంటర్నేషనల్ స్కూల్లో మండలంలోని వివిధ గ్రామాల యువకులు వాలీబాల్ పోటీలో పాల్గొని అన్ని గ్రామాలపై గెలుపొందిన లకుడారం గ్రామ యువకులు %జవీ% కప్పు బహుమతిగా తీసుకోవడం జరిగింది. మరియు కబడ్డీ లో రన్నర్ కప్పు తీసుకోవడం జరిగింది.

## అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ కి రెండు కండ్లు

**ప్రజా అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రజా పాలన ధ్యేయం...**

**ధర్మారం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ కొరకు భూమి పూజ...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ కు రెండు కండ్లని ప్రజా అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల మండలానికి సంబంధించి 88 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను గురువారం ఆయా సంఘాల ప్రతినిధులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఈసందర్భంగా కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వాగతం పలికారు ధర్మారం గ్రామ కాంగ్రెస్ కుటుంబం సభ్యులు గ్రామస్తుల వినతి మేరకు ధర్మారం గ్రామానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో 12 లక్షల రూపాయల నిధులతో మంజూరైన అంగన్వాడీ కేంద్రం నుతన భవన నిర్మాణానికి భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు అదే విధంగా గ్రామానికి పద్మశాలి కమ్యూనిటీ హాలు కొరకు 2 లక్షలు హైమాస్ట్ లైట్ కొరకు 1 లక్ష 50 వెల రూపాయలు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు అలాగే కోరుట్ల మండలానికి సంబంధించి పలు గ్రామాల అభివృద్ధి పనులకు సంబంధించి 88 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు గృహలక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నారని ప్రతి మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని పేద ప్రజలకు ఎంతో డబ్బు ఆదా అవుతుందని గత ప్రభుత్వం బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయని, కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ అనేది పేదలకు సంజీవని వంటిదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగల చేశాయని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల నష్ట పరిహారం కింద అందిస్తున్నారని బిఆర్ఎస్ గల్ఫ్ కార్మికులను ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థత పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారథి సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వర్గం అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమన్నారు కొంత మంది నాయకులకు ఎన్నికల్లో గెలుపు ఓటమి అనేవి పరమావధి అని కానీ ఆ విషయంలో నేను పదవి ఉందా? లేదా? అనే ఎటువంటి ఆలోచన లేదని ప్రజలకు నాటి నుంచి నేటి వరకు అందుబాటులో ఉన్నామని అదే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను పేద మధ్య తరగతి సామాన్య ప్రజానీకానికి రైతులకు అందించాల్సిన ప్రధాన భూమిక పోషిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూడ బాపురెడ్డి పల్లపు రాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ నసీర్ మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెల్ల నరేష్ కోరుట్ల మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్ మరి పెల్లి జనార్ధన్ ఆర్మూర్ గంగాధర్ శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి ఆవునూరి కాశిరెడ్డి సాగర్ రసూల్ మహేష్ తొట్ల మహేష్ పల్లపు అశోక్ అదీబ్ పొట్ట ఉపేందర్ సందరగిరి శివ బింగి సారం శివప్రసాద్ వేల్పుల రణధీర్ రాజశేఖర్ చంద్రమౌళి గంగాధర్ బక్కన్న సాగర్ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో మృతి చెందిన ఆర్మీ జవాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

**మాజీ సర్పంచ్ భూక్య పద్మావతివెంకన్న.**



ఖానాపురం డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి . మండలంలోని వేపచెటుతండా గ్రామపంచాయతీ పరిధిలోని కోమటిపల్లి తండాకు చెందిన ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్(38) గుండెపోటుతో విధి నిర్వహణలో మృతి చెందడంతో తండావాసులు దిగ్భ్రాంతికి లోనైనట్లు మాజీ సర్పంచ్ భూక్య పద్మావతివెంకన్న తెలుపుతూ విధి నిర్వహణలో మృతి చెందిన ఆర్మీ జవాన్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని గ్రామపంచాయతీ తరుపున తండావాసులు తరపున కుటుంబ సభ్యుల తరపున కోరుతున్నట్లు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నట్లు మాజీ సర్పంచ్ తెలిపారు.

## జర్నలిజంలో వృత్తి విలువల పెంపుదల కోసం కృషి చేయాలి

**. డబ్ల్యూ జే ఐ లో చేరిన చిగురుమామిడి మండల పాత్రికేయులు**

కరీంనగర్ డిసెంబర్12(వుదయం ప్రతినిధి) జర్నలిజం వృత్తిలో నానాటికి విలువలు దిగజారి పోతుండడం పట్ల బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి విలువల పెంపుదల కోసం నవతరం పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన 15 మంది విలేకరులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ విలేకరులు కేవలం వార్త సేకరణకే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలనిసూచించారు.

జర్నలిజం రంగంలోకి కొత్తగా వస్తున్న వారికి వృత్తి శిక్షణతో పాటు, డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర , రక్త నిర్ధారణ పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జర్నలిస్టు సంఘాలకు సంఖ్యా బలమే ముఖ్యం కాదని, నిజాయితీతో, నిబద్ధతతో,

పనిచేసే జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని చెప్పారు. నూతన సంవత్సరంలో డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేసే నాయకత్వం వెంట జిల్లాలోని జర్నలిస్టులు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా జర్నలిస్టులకునిరంతరం తాము అండగా ఉంటామని, వారి సమస్యలపై

రాజీలేని పోరాటాలు సాగిస్తామని,

వారి కష్ట,సుఖాల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు. జర్నలిస్టుల వసుదైక కుటుంబం తమలక్ష్యమని, ఆ లక్ష్యసాధనలో జిల్లాలోని జర్నలిస్టులందరూ భాగస్వాములు అవుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



గురువారం చిగురుమామిడి ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్ నెంబర్ 347/2024) అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్ ( నవతెలంగాణ), ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్ ( దిశ) ల ఆధ్వర్యంలో కే బాలయ్య (సాక్షి), పత్తెం రమేష్ (వార్త), మారుపాక రమేష్( ప్రజా సాక్షి ), ఎలగందుల రవీందర్ ( తెలుగు ప్రభ),తాళ్ల నరేష్ ( సిరా న్యూస్ ),గుడికందుల దేవదాస్ (అక్షరం),బోయిన సంపత్ (వాస్తవం ),
బొల్లబత్తిని మహేష్ (ప్రజా దర్బార్ ) ముంజ శ్రీకాంత్ ( అక్షర విజేత) తదితరులు డబ్ల్యూజేఐ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐజిల్లా నాయకులు టి సత్యనారాయణ, దారం జగన్నాథ రెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, డి ఎస్ ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆర్డిఓలతో ఎమ్మార్వోలతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్




జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12( వుదయం ): కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని ఆర్డీవోలు, ఎమ్మార్వోలతో జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండల వారీగా భూ సమస్యలు రిజిస్ట్రేషన్లు, ధరణి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే అన్ని రకాల దరఖాస్తులను ఎప్పటికప్పుడు జారీ చేయాలని జాప్యం లేకుండా అన్ని రకాల సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో,జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి, ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఏవో హన్మంతు రావ్ , అన్ని మండల తసీల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పర్యటించిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్.



కరీంనగర్ టౌన్ డిసెంబర్ 12 (వుదయం) ప్రజల ఆరోగ్య రక్షణే ద్యేయంగా నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగుపరచాలని కార్మికులు, అధికార సిబ్బందిని ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య పనుల్లో భాగంగా గురువారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ నగరంలో పర్యటించారు. భగత్ నగర్ వాటర్ టాంక్ ఏరియాతో పాటు కిసాన్ నగర్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో సూడి గాలి పర్యటన చేసి పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం భగత్ నగర్ వాటర్ ట్యాంక్ లో కార్మికుల హాజరు శాతం రిజిస్టర్ ను తనిఖీ చేసి హాజరు శాతం వివరాలను జవానులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ప్రతి రోజు క్రమం తప్పకుండా చేసే పరిశుభ్రత పనులు, సెగ్రిగేషన్, డోర్ టూ డోర్ కలెక్షన్ తదితర అంశాల పై కార్మికులు, సిబ్బందికి సలహాలు, సూచనలు చేసి ఆదేశాలు డారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కలిగించేలా నగరంలో పారిశుధ్య పనులు జరుగుతున్నాయన్నారు. పారిశుధ్య పనులను ఇంకా మెరుగు పరిచేలా సానిటేషన్ అధికార, సిబ్బంది కార్మికులు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం ఏడు గంటలకే కార్మికులు ఫీల్డ్ లో పనిచేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. ప్రతి రోజు స్వచ్ఛ ఆటోలు డివిజన్ వారిగా ఇంటింటికి తిరిగి చెత్తను వేరు చేస్తూ స్వీకరించాలని అన్నారు. తడి చెత్తను సేకరించి వర్మికంపోస్టుకు తరలించడంతో పాటు పొడి చెత్తలో డబ్బాలు, అట్టలను డీఆర్ సీసీ కి పంపించాలన్నారు. నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను తగ్గించే విధంగా చర్యలు తీస్కోవాలన్నారు. నగర వ్యాప్తంగా సీజనల్ వ్యాదులు రాకుండ చర్యలు తీస్కోవాలన్నారు. డివిజన్ వారిగా రోడ్లు పరిసర ప్రాంతాల్లో చెత్త లేకుండా కార్మికులు, సిబ్బంది శుభ్రం చేయాలన్నారు. నగరంలోని అన్ని ఒపెన్ డ్రైనేజీల్లో చెత్త సిల్టును తొలగించడంతో పాటు దోమల లార్వాలు పెరగకుండా స్ప్రే, ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నివాస గృహాల చుట్టు అపరిశుభ్రంగా ఉండకుండ కార్మికులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజు కార్మికులు ఇంటింటికి తీరిగి చెత్తను సేకరిస్తున్నారని వారికి గృహ యజమానులు ఇట్లోనే తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. చెత్తను డ్రైనేజీల్లో, రోడ్ల పై వేయకుండ నేరుగా కార్మికులకే చెత్తను అందించాలని సూచించారు. ఇంటి చుట్టు పరిసరాలను గృహ యజమానులు పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు మీ ఇంట్లో టైర్లు, కొబ్బరి తిప్పలు, పూల కుండీలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండ జాగ్రత్తలు తీస్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ప్రతిమ ధ్వంసం

ముంబయి : మహారాష్ట్రలోని పర్భిని వద్ద రాజ్యాంగం ప్రతిమను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా రాజ్యాంగ ప్రతిమ ధ్వంసం మారింది. స్థానికుల సమాచారం పర్భినిలోని రైల్వేస్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు గాజు పెట్టెలో ఉన్న రాజ్యాంగ ప్రతిమను మంగళవారం సాయంత్రం కొంత మంది ధ్వంసం చేశారు. ఈ విషయం తెలిసివెంటనే వందలాది మంది అక్కడకు చేరుకున్నారు.

ఆందోళనకు దిగారు. రైల్ రోకోతో రైల్వే స్టేషన్లల్లో రైళ్లను నిలిపివేశారు. బుధవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. పర్భిని జిల్లా బంద్‌కు నిర్వహించారు. రాజ్యాంగం ప్రతిమను ధ్వంసం చేయడం సిగ్గు చేటని, దోషులను తక్షణమే అరెస్టు చేయాలని వంచిత్ బహుజన్ ఆఘాడి (వీబీఏ) అధ్యక్షులు ప్రకాశ్ అంబేద్కర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

## యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**3200 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు**

**ఉద్యోగాలకు ఎంపిక అయన 1107 యువతకు నియామక పత్రాలు అందజేత**

**జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**







జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12( వుదయం ):వృత్తి నైపుణ్యం (స్కిల్ డెవలప్మెంట్) పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిచమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రెడ్స్ ఐటి గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారం తో జిల్లా కేంద్రం లోని ఏ ఆర్ నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్మేళాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్మేళాకు ముందుగా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న 3200 మ0ది యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా 58 వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు ఎంపిక చేసిన 1107 మందికి నియామక పత్రాలను అందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించాలేనిదంటూ ఇది లేదు అన్నారు.యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు. చదువు అనేది ఉద్యోగానికి, పేదరికం అడ్డురాదని పేర్కొన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న ఎంతో మంది వ్యక్తులు పేదరికాన్ని జయించిన వారే అన్నారు. మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమని అన్నారు. జీతం ఎంత వస్తుంది అనే అంశం పైన డిసిషన్ ఉండకూడదని మనకు నచ్చినా,వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో మాత్రమే ఎంపిక చేసుకోవాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు.

ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరు నమ్మాలో తెలియక చాలామంది మోసపోతుంటారు అని ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని తెలిపారు. నిరుద్యోగ యువత గల్ఫ్ దేశాలకు వెళ్లాలి అనుకున్నప్పుడు సంబంధిత ఏజెంట్ ద్వారా ఆ యొక్క ఉద్యోగం గురించి చి పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాతనే ఆ యొక్క ఏజెంటుకు డబ్బులు ఇవ్వాలని మరియు ఆ యొక్క ఏజెంటు ప్రభుత్వం నుండి ఆమోదం పొందిన వ్యక్తి అవునా కాదా అని తెలుసు కోవాలని అన్నారు. ఈ జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన డిఎస్పీలు ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సై లకు ఎస్పీ అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, సి.ఐ లు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్,రవి,కృష్ణారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,రామకృష్ణ, వేణు మరియు ఎస్. ఐలు, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువ నాయకులు ఎల్ కార్తీకేయ జన్మదిన సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదానం





జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12( వుదయం ):శాసనమండలి సభ్యులు ఎల్ రమణ గారి కుమారుడు కార్తికేయ జన్మదినం సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆశ్రయము కల్పించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో తన వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో తన జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు తన వంతు సహకారం ఉంటుందని కార్తికేయ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్.కార్తికేయ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాతవాహన యూనివర్సిటీ ప్రాంతంలో గల శ్రీరామ మందిరాన్ని సందర్శించిన మేయర్.





కరీంనగర్ టౌన్ డిసెంబర్ 12 (వుదయం) కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ ప్రాంతంలో నగరపాలక సంస్థ మేయర్ సహకారంతో నిర్మాణం చేసిన శ్రీరామ మందిరంలో శ్రీ గోదా రామానుజ సహిత సీతా లక్ష్మణ రామచంద్ర ఉత్సవ మూర్తుల ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి వచ్చిన మేయర్ యాదగిరి సునీల్ రావు కు వేద మంత్రోచ్చారణ మద్య పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మేయర్ హోమం లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంగరంగ వైభవంగా సాగిన సీతా రామచంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కళ్యాణ మహోత్సవానికి అతిథిగా వచ్చిన మేయర్ యాదగిరి సునీల్ రావు కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీరామ మందిరంలో సీతా రాముల కళ్యాణం కన్నుల పండగలా జరిగింది. స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనతి కాలం లోనే నగరములో గొప్ప ఆలయంగా శాతవాహన యూనివర్సిటీ శ్రీరామ మందిరం ప్రసిద్ధి చెందాలని ఆకాక్షించారు. గతంలో ఆలయ నిర్మాణ అభివృద్ధి కి నిధులు కేటాయించి స్వామీ వారి ఆలయం నిర్మించామని అన్నారు. ఎల్లప్పుడు అలయ అభివృద్ధి కి నా సహకారం ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. అదే విధంగా ఆలయ కమిటీ సభ్యులు కోరిన ప్రకారం శ్రీరామ మందిరం ప్రాంగణంలో హైమస్ లైట్ల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అంతే కాకుండా ప్రత్యేక మరుగు దొడ్లు కూడ త్వరలోనే నిర్మాణం చేస్తామని అన్నారు. నగరంలో చాలా ఆలయాల అభివృద్ధి కోసం నగరపాలక సంస్థ కృషి చేసిందని తెలిపారు. శ్రీరామ్ నగర్ శ్రీరామ మందిరం రాబోయే రోజుల్లో ప్రసిద్ధి దేవాలయంగా పేరు సంపాదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొండపల్లి సరిత సతీష్, కచ్చు రవి, నాయకులు మాధవ రావు, సీనియర్ జర్నలిస్ట్ గజవాడ ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళ భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు కె.ఎస్. శాస్త్రి



కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి (కె.ఎస్.శాస్త్రి) ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ సెంటర్ వ్యవస్థాపకుడు. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి నాటి స్వాతంత్ర్య పోరాట అగ్ర నేత లకు సన్నిహితులు. బులుసు, దువ్వూరి, దుర్గాబాయి వంటి వారితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన "విశాఖ గాంధీ''గా సుపరిచితుడు. కొల్లూరు సత్యనారాయణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా లోని పెద్దాపురం లో నవంబరు 1922 లో జన్మించాడు. పాఠశాల విద్యను రాజమండ్రిలోనూ, కళాశాల విద్యను విజయనగరం లోనూ పూర్తిచేసాడు. ఆయన తండ్రి బ్రహ్మజీ రామశర్మ దేశభక్తుల కుటుంబానికి చెందినవాడు. బాల్యంలో శాస్త్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల ప్రభావానికి లోనయ్యాడు. బాల్యం నుండే స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొన్నాడు. బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్ముఖ్, దువ్వూరి సుబ్బమ్మ వంటి వారితో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన ఉద్యమాలలో కలసి పనిచేసాడు.

ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో చేసిన పోరాట క్రమంలో కరండ్లీపూర్ క్యాంపు వద్ద నాలుగు మాసాలు జైలు శిక్ష అనుభవించాడు. తరువాత జైలు నుండి విడుదలై జనవరి 1944లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ను స్థాపించాడు. దాని ఫలితంగా అయన గృహంపై పోలీసు రైడింగ్ జరిగి ఆ యూనియన్ నిషేధించ బడింది. ఏప్రిల్ 1944 లో ఆయన స్టేట్ స్టూడెంట్స్ కాంగ్రెస్ ను స్థాపించారు. ఆయన మహాత్మా గాంధీ కంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ నే ఎక్కువగా ఇతర యువకుల వలెనే యిష్టపడే వాడు. కాలానుగుణంగా ఆయన మహాత్మాగాంధీ అహింసా పోరాటానికి దగ్గరయ్యాడు. పట్టుదల కలిగిన కాంగ్రెస్ సభ్యుల ప్రభావంతో ఆయన మాక్సిజం పై దృష్టి సారించారు. కాంగ్రెస్ లో సోషలిస్టుగా మారారు. స్వాతంత్ర్యం తరువాత ఆయన జయప్రకాష్ నారాయణ యొక్క సోషలిస్టు ఉద్యమాలకు ప్రభావితుడైనారు.

సామ్యవాదిగా ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారు. ఆయన ఆల్ ఇండియా ఎన్.ఎం.డి.సి వర్కర్స్ ఫెడరేషన్ కు 14 సంవత్సరాల పాటు జనరల్ సెక్రటరీగా పనిచేసారు. బొబ్బిలి సీతానగరం చక్కెర ఫాక్టరీ ఉదంతం మూలంగా ఆయన గ్రామీణ ప్రజానీకానికి దగ్గరయ్యాడు. ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలోని నిజాం షుగర్స్ చే నడపబడి, ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి వ్యతిరేకంగా 14 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు.

ఆయన 1985 లో గాంధీ సెంటర్ స్థాపించడంతో గుర్తింపు పొందాడు. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం పై వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించారు. సదరు సంస్థ ద్వారకా నగర్ లోని బాపూ భవన్ లో గాంధీజీ జీవితం, తత్వం పై అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా నిర్వహించడం జరిగింది.

గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. వారితో కలిసి పని చేశారు. ముఖ్యంగా శాస్త్రిపై గాంధీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఏం సాధించాలన్నా గాంధేయ మార్గమే శరణ్యమని ఆయన గట్టిగా నమ్మేవారు. జీవితాంతం అదే మార్గాన్ని ఆయన అనుసరించారు. అదే మార్గంలో వెళ్లాలని అందరికీ చెప్పేవారు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్యకు స్వయాన బావమరిది. విశాఖ నగరంలో గాంధీ సెంటర్ వ్యవస్థాపక కార్యదర్శిగా 40 ఏళ్లుగా ఉన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్లకు నాయకుడిగా వ్యవహరించారు.

ఆయన 2016 డిసెంబరు 13 న తన 95వ యేట మరణించారు.

# తెలుగు సినీ పరిశ్రమకు డి.వి.ఎస్. రాజు ఎనలేని సేవలు

డాట్ల వెంకట సూర్యనారాయణ రాజు (డి.వి.ఎస్. రాజు) తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన ఒక ప్రఖ్యాత నిర్మాత, విజనరీ వ్యాపారవేత్త, తెలుగు సినీ పరిశ్రమకు మార్గదర్శకులు. డి.వి.ఎస్. రాజు 1928 డిసెంబర్ 13న ఆంధ్ర ప్రదేశ్లో తూర్పుగోదావరి జిల్లా అల్లవరంలో జన్మించారు. చిన్నప్పటి నుండే ఆయనకు సినిమాలపై ఉన్న మక్కువే ఆయనను సినీ రంగంలోకి నడిపించింది.తెలుగు సినీ పరిశ్రమను హైదరాబాద్కు తరలించడంలో కీలక పాత్రఅప్పట్లో తెలుగు సినిమాల ప్రధాన కేంద్రం మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)గా ఉండేది. అయితే తెలుగు సినిమాలకు ప్రత్యేకతను చాటేందుకు, తెలుగు సంస్కృతి ప్రతిబింబించేందుకు హైదరాబాద్ ఒక ముఖ్యమైన స్థలం అని డి.వి.ఎస్. రాజు భావించారు. దీంతో తెలుగు చిత్ర పరిశ్రమను మద్రాస్ నుండి హైదరాబాద్కు తరలించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ నిర్ణయం తరువాతి కాలంలో తెలుగు సినీ రంగాన్ని కొత్త ఎత్తులకు చేర్చింది.సినీ జీవిత ప్రారంభం

ఆదిలో ప్రముఖ నిర్మాతల వద్ద సహాయకుడిగా పని చేసిన డి.వి.ఎస్. రాజు, అటు తరువాత 1960లలో తన స్వంత చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి నిర్మాతగా తొలి అడుగులు వేశారు. ఆయన నిర్మించిన సినిమాలు తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచు కున్నాయి. సప్తపది, సంకల్పం వంటి సినిమాలు ఆయన సృజనాత్మకతకు, సినిమాటిక్ విజన్కు ప్రతీకలుగా నిలిచాయి. వీటిలో సప్తపది సినిమా ఆయన ప్రతిభను, సాంకేతికతను విస్తరించడంలో కీలక పాత్ర పోషించింది.విజయవంతమైన చిత్రాలు... సప్తపది: ఇది డి.వి.ఎస్. రాజు నిర్మించిన అత్యంత ప్రఖ్యాత చిత్రం, ఇది ప్రేక్షకుల నుంచి విశేషమైన ఆదరణ పొందింది. సంకల్పం: ఈ చిత్రం కూడా విజయవంతమై తెలుగు చలనచిత్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందింది. తీన్మార్ మరియు జగన్మోహిని వంటి చిత్రాలు ఆయనకు మరింత పేరును తెచ్చాయి.పరిశ్రమలో పాత్రడివిఎస్ రాజు ఇండియన్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్కు అధ్యక్షులుగా కూడా వ్యవహరించారు. ఆయన పరిశ్రమలో ఉన్న సాంకేతికత, నాణ్యత పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. తెలుగు చిత్ర పరిశ్రమను అంతర్జాతీయ స్థాయికి చేర్చడంలో డి.వి.ఎస్. రాజు పాత్ర అగ్రగణ్యమైనది.

అవార్డులు, గౌరవాలు భారత ప్రభుత్వం ఆయనకు కల్పించిన అత్యున్నత గౌరవమైన పద్మశ్రీ అవార్డు ఆయన కృషికి ప్రతీక. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన సేవలకు గుర్తింపుగా నంది అవార్డును అందించింది. సినీ రంగానికి చేసిన కృషికి గుర్తింపుగా ఫిల్మ్ఫేర్ అవార్డును కూడా అందుకున్నారు. తెలుగు చలనచిత్ర రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్య అవార్డును ఆయనకు ప్రదానం చేశారు.డి.వి.ఎస్. రాజు సేవలుహైదరాబాద్లో తెలుగు సినీ పరిశ్రమను స్థాపించడంలో అభివృద్ధి పరచడంలో ఆయన చేసిన కృషి నేటికీ నిలిచి వుంది. ఆయన చలనచిత్ర రంగానికి పెట్టిన సాంకేతిక మద్దతు, ప్రమాణాలకు పెట్టిన పునాదులు పరిశ్రమకు అత్యంత విలువైనవి. ఫిల్మ్ నగర్ అభివృద్ధి చెందడానికి ఆయన తీసుకున్న చర్యల వల్ల హైదరాబాద్ భారతదేశంలో అతిపెద్ద సినీ నగరాలలో ఒకటిగా నిలిచింది.డాట్ల వెంకట సూర్యనారాయణ రాజు తెలుగు సినీ పరిశ్రమలో ఒక ప్రతిష్టాత్మకమైన వ్యక్తిగా స్థిరపడ్డారు. ఆయన కృషి లేకుండా తెలుగు సినీ రంగం ప్రస్తుత స్థాయికి చేరుకునే అవకాశం చాలా తక్కువ. ఆయన జీవితం, కృషి నేటికీ కొత్త తరాల సినీ అభిమానులకు, నటీనటులకు, మరియు సాంకేతిక నిపుణులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# అలనాటి మేటి భావ కవి అప్పారావు

తెలుగు వారికి అత్యంత ఇష్టమైన వంకాయ పై పద్యాలు పాటలు బహు తక్కువే."వంకాయ వంటి కూరయుపంకజముఖి సీతవంటి భామామణియున్ శంకరునివంటి దైవములంకాధిపు వైరివంటి రాజును గలడే"...వంకాయ కూర లాంటి కూర, సీత వంటి స్త్రీ, శంకరుని లాంటి దైవం, రాముని లాంటి రాజూ ఉన్నారా? లేనే లేరని భావం. అంటే పోలిక చెప్పడానికి మరొక టి కాక వంకాయనే ఎంచుకున్నారంటే వంకాయ కూర అంత రుచిగా ఉంటుందని భావం కవిది.

"గుత్తి వంకాయ కూరోయ్ బావా
కోరి వండినానోయ్ బావా గుత్తి
కూర లోపల నా వలపంతా
కూరపెట్టి నానోయ్ బావా"

జానపద బాణీలో తెలుగు వారికి ప్రియాతి ప్రియమైన గుత్తి వంకాయ కూర మీద ఈ వెర్రి పిల్ల పాట ఆ రోజులలో చాలా ప్రసిద్ధం. బందా కనకలింగేశ్వర రావు విలక్షణ మయిన గళంలో నుంచి జాలువారిన ఈ పాట ఆ రోజుల్లో తెలుగు వారి ప్రతీ నోటా నానేది. అసంకిల్పితంగా బహిర్గతం అయ్యేది.

గుత్తి వంకాయ కూరోయ్ బావా ... అన్న పాటను రాసింది బసవరాజు అప్పారావు. దానిని పాడి, రికార్డుగా యిచ్చి ప్రచారం చేసింది: బందా కనక లింగేశ్వరరావు. ఇది నిజం చిత్రంలో కూడా నాగభూషణం, గుమ్మడి, షావుకారు జానకిలపై చిత్రీకరించగా కొన్ని మార్పులతో జిక్కి అలవోకగా జానపద బాణీలో పడింది. అలాగే సూరిబాబు పాడిన "కొల్లాయి గట్టితేనేమి? మా గాంధి మాలడై తిరిగితేనేమి?'' అప్పట్లో ప్రతి గొంతుకలో మారుమ్రోగింది. దీనిని రాసింది కూడా బసవ రాజు అప్పారావే. ,"నన్నెవ్వరాపలేరీవేళ నా ధాటికోపలేరీ వేళ.. నోట పలికేదంత పాటగా మోగేను కోటివరహాలెత్తు కెత్తుగా తూగెను.. గుండు ఠా ఠా మంటు కొట్టినట్టుగ నేటి పండితులు ఠారెత్తి పరుగుచ్చుకోవాలి".. ఇలా ఒక సుడిగాలిలా కవితావేశం కట్టలు తెంచుకునేది. తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ప్రత్యేకతలను సంతరించుకాగా, భావ కవిత్వం కూడా ఒక ప్రత్యేక ప్రక్రియే. దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, బసవరాజు అప్పారావులు "భావకవులు" అనబడే వారు ఆ కాలంలో. గురజాడ మరణం తర్వాత పాటగా మోగిన కవి అప్పారావు. కోయిల పాటలకు, గురజాడ తర్వాతి తక్షణ కవి బసవరాజు అప్పారావు. "కోయిలా కోయిలా కూయబోకే, మామిడి చెట్టును అల్లుకున్నదీ మాధవి లతొకటీ, ఎద మెత్తనౌటకై సొబగొందరా, రాబోకు రాబోకురా చందమామ".. ఇలా జనం మెచ్చిన గీతాలకు ఊపిరిపోసిన కవి బసవరాజు. కేవలం ముప్ఫై తొమ్మిదేళ్లు మాత్రమే బతికి, అపార కవిత్వావేశంతో ఎలుగెత్తి పాటలు పాడి చెలరేగిన కవిత్వ జంఝూ మారుతం బసవరాజు అప్పారావు."ప్రేమ ఇచ్చిన ప్రేమ వచ్చును, ప్రేమ కలుగక బతుకు చీకటి" అని గురజాడ రాస్తే, 1920ల్లో "ప్రేమకన్నను ఎక్కు/ వేముందిరా ఎల్ల/ కామ్య పదవులకన్న/ ప్రేమ ఎక్కువరా... ప్రేమించు సుఖముకై/ ప్రేమించు ముక్తికై/ ప్రేమించు ప్రేమకై/ ఏమింక వలయురా" అని రాసింది అప్పటికి పాతికేళ్ల వయసులోని బసవరాజు అప్పారావు. భావ కవిగా, జాతీయ గీతాలు రాసిన కవిగా, సహాయ సంపాదకునిగా అలనాడు తెలుగు వారికి సుపరిచితుడైన

బసవరాజు అప్పారావు (1894–1933) ఆంధ్రనియోగి బ్రాహ్మణ కుటుంబీకు లైన, పిచ్చయ్యగారు వెంకమ్మలకు కృష్ణాజిల్లాలో బెజవాడ దగ్గరనున్న పటమట గ్రామంలో, 1894 డిసెంబర్ 13న జన్మించాడు. మేనమామలగు గోవిందరాజులవారి యింట పెరిగాడు.

మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఏ. పాసైనాడు. 1916లో రాజ్యలక్ష్మమ్మని వివాహం చేసుకొన్నాడు. గాంధీ ఉద్యమంతో సంబంధం పెట్టుకొని, జాతీయ గీతాలు వ్రాశాడు. 1921 ప్రాంతంలో ఆంధ్రపత్రిక, భారతికి సహాయ సంపాదకుడుగా పనిచేశాడు.1927 లో బెజవాడలో న్యాయవాద వృత్తి చేపట్టాడు.

బసవరాజు అప్పారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావులు "భావకవులు" అనబడే వారు ఆ కాలంలో. అప్పారావు సరళ శైలిలో గీతాలు వ్రాస్తే, నండూరి జానపద శైలిలో గేయాలు వ్రాసేవాడు. అందుకే దేవులపల్లి "సుబ్బారావు పాట నిభృత సుందరం, అప్పారావు పాట నిసర్గ మనోహరం" అని అన్నాడు.

దేశాటన మన్నా, వినోద గోష్ఠియన్నా, కవిత్వమన్నా అప్పారావుకు ప్రీతి. అయన దర్శించని మహానగరముగాని, పుణ్యక్షేత్రముగాని లేదు. చవిచూడని సారస్వత విశేషమును గానరాదు. గొప్ప విద్వాంసుడు, విజ్ఞాని, రసికుడు. అయన కవిత్వము భావగర్భితమై, ప్రేమ పూరితమై, హృదయ రంజకముగా ఉండెడిది. అప్పారావు విద్యావంతుడు, కవి, పత్రికా రచయిత, న్యాయవాది, సాహిత్య పరిశీలకుడు. కృష్ణశాస్త్రి మాటల్లో అయితే "బసవరాజు మొట్టమొదటి భావకవి. అంతేకాదు, సాంఘిక సంస్కరణంతో కూడిన రాజకీయ సాహిత్యం రావడానికి జాతీయోద్యమం సందర్భం అయితే, తెలుగు సాహిత్యంలో ఆ అవసరానికి నిలబడిన కవి బసవరాజు అప్పారావు. నండూరి, కృష్ణశాస్త్రి కన్నా ముందరే కవిత్వ రచన మొదలు పెట్టింది బసవరాజు. 'కుతుబ్ మినార్' అని 1932లో ఢిల్లీలో రాసిన కవిత పాద సూచికలో 'భావకవి సమ్రాట్' అని తనను తానే సంబోధించు కున్నాడు. అప్పారావు వాయు సందేశమను పద్య కావ్యమును రచించాడు. కాని వ్రాతప్రతి కనపడలేదు. అయన వచన రచనలలో ఆంధ్రకవిత్వ చరిత్ర అచ్చయినది. ఆంధ్రరత్న చరిత్రము, అరేబియన్ నైట్సు కథలు అచ్చుకాలేదు. ఆయన భార్య రాజ్యలక్ష్మి సౌదామిని కలం పేరుతో కవితలు వెలువరించారు. ఆమె భర్త ప్రముఖ కవి బసవరాజు అప్పారావు సాంగత్యంలో కవిత్వం పట్ల ఆసక్తి పెంపొందించుకుని కవయిత్రిగా ఎదిగానని స్వయంగా చెప్పుకున్నారు. ఈ క్రమంలో ఆమె హృదయాన్ని కదిలించే కవితలు రాశారు. అప్పారావు – నేను పేరుతో ఆత్మకథ రచించారు. బసవరాజు అప్పారావు మరణా నంతరం బెజవాడలోని అప్పారావు మెమోరియల్ కమిటీ వారు 1934 సంవత్సరంలో ముద్రించిన "బసవరాజు అప్పారావు గీతములు" పుస్తకంలో ప్రచురించ బడినవి.అప్పారావు వ్రాసిన పాటలను గూడవల్లి రామబ్రహ్మం తన సినిమా "మాలపిల్ల"లో (1938) పరిచయం చేశాడు. సూరిబాబు పాడిన "కొల్లాయి గట్టితేనేమి? మా గాంధి మాలడై తిరిగితేనేమి?" అప్పట్లో ప్రతి గొంతుకలో మారుమ్రోగింది. కాంచనమాల సుందరమ్మలు పాడిన "నల్లవాడే గొల్లపిల్లవాడే" చాలా ప్రాచుర్యం పొందిన పాట. "గుత్తొంకాయ్ కూరోయ్ బావా, కూరి వండినానోయ్ బావా" అనే పాటను బందా కనకలింగేశ్వర రావు పాడాడు. తాజ్మహల్ ను దర్శించి నప్పుడే, "మామిడి చెట్టును అల్లుకొన్నదీ మాధవీల తొకటి" అనే పాటను రాశాడు. ఆయన వ్రాసిన లలిత గీతాలను టంగుటూరి సూర్యకుమారి, బాల మురళీ కృష్ణ, రావు బాల సరస్వతీ దేవి మధురంగా పాడారు. అప్పారావు 1933 జూన్ 20 న మరణించాడు.

# పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం...

**–ఔదార్యం చాటుకుంటున్న న్యాయవాది రమేష్**



కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ఆర్థిక సాయం అందిస్తూ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు కోరుట్ల పట్టణానికి చెందిన పందిరి కృష్ణ కుమార్తె మేఘన వివాహానికి గురువారం ఆర్థిక సాయం అందించారు వివాహ ఏర్పాట్లలో ఏమాత్రం లోటు లేకుండా ఆడపడుచు పెళ్లి జరిపించేందుకు తన వంతు సాయాన్ని అందించారు 2022 లో కూడా పందిరి కృష్ణ ప్రథమ కుమార్తె భవాని వివాహానికి కూడా నూతన వస్త్రాలు మంగళ సూత్రం మట్టెలు వంట సామాగ్రి అందించారు కోరుట్ల మండలం అయిలాపూర్ చిన్నమెట్ పల్లి గ్రామాలకు చెందిన వివాహాలకు ఆర్థిక సాయం అందించారు ఇలాగే మెట్ పల్లి మండలం అరెపేట్ గ్రామానికి చెందిన అనాథ అమ్మాయి అబ్బాయి వివాహానికి మంగళ సూత్రాలు మట్టెలు నూతన వస్త్రాలు అందజేసి పేదింటి ఆడపడుచు పెళ్లి అంగరంగ వైభవంగా జరిపించేందుకు ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ తమకు తోచినంత సాయం చేసి పెళ్లి సామాగ్రి తోపాటు పుస్తె మట్టెలు నూతన వస్త్రాలు అందించారు పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా నిలిచి గురువారం పుస్తే మట్టెలు నూతన వస్త్రాలు దాదాపుగా 25వేల విలువైన సామాగ్రి పందిరి మేఘన తండ్రి కృష్ణకు అందించారు పేదింటి యువతుల పెళ్ళిళ్ళ కోసం ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ను పలువురు ప్రముఖులు ప్రశంసించారు ఈకార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ ప్రముఖ వ్యాపారవేత్తలు పోతాని ఆది మల్లయ్య సిరిపురం గణేష్ కుంట తిరుమల్ కల్లూర్ ఝూన్సీ రోడ్ గంగపుత్ర సంఘాల అధ్యక్షులు పెద్దబోయిని పందరి దేశవేణి మోహన్ పల్లికొండ అంజయ్య పల్లికొండ రవి పందిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలి...

**–జువ్వాడి నరసింహారావుకు వినతిపత్రం అందజేసిన ఎస్సీ మాదిగ సంఘ సభ్యులు**



మేట్ పల్లి డిసెంబర్ 12 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ జువ్వాడి భవన్ లో మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామ ఎస్సీ మాదిగ కుల సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ను కలిసి వినతి పత్రం అందజేసిన చిట్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ సాయి కుమార్ కుల సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఎస్సీ మాదిగ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రామాలయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే సంజయ్



మేట్ పల్లి డిసెంబర్ 12 (వుదయం విలేఖరి) కోదండ రాముని ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు మెట్ పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ కోదండ రామాలయ అధ్యక్షులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎంతో చరిత్ర కలిగిన కోదండ రాముని ఆలయాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రమాణ స్వీకారం చేశారు ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా పురోహితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని నూతన కమిటీతో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు ఆలయం అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు పాల్పడకుండా నిస్పాక్షితంగా సమిష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రామాలయ దేవాలయ కమిటీ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గంగపుత్ర సంఘ భవనానికి నిధులు మంజూరు చేయించండి...




మేట్ పల్లి డిసెంబర్ 12 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ జువ్వాడి భవన్ మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామ గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కు అందజేసిన ఆత్మకూరు గ్రామ గంగపుత్ర సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలన...

**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎర్దండి గ్రామంలో పాటు మెట్ పెల్లి మండల వెంపేట్ గ్రామంలో పలు వార్డులో ఇళ్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు ఇందిరమ్మ పథకం కింద పూర్తి స్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజా పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తావని తెలిపారు ఎర్దండి గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు హౌసింగ్ ఇఇ రాజేశ్వర్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం...

**–జిల్లా విద్యాధికారి రాము**
**–ఉమ్మడి మేడిపల్లి మండల రైతు అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి**



కోరుట్ల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) రేపటి క్లబ్ సేవలు అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాము అన్నారు భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో గురువారం విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ లో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాము విచ్చేసి మాట్లాడుతూ గతంలో రోటరీ క్లబ్ వారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటుబుక్కులు డెస్కులు పంపిణీ చేశారని డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేశారన్నారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి పేద విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు అనంతరం విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారిని విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏవిఎల్ఎన్ చారి మాజీ అధ్యక్షులు మంచాల కృష్ణ సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్పల్లి ఆనందరావు యల్ల అమర్నాథ్ రెడ్డి రైతు సంఘం నాయకులు జలపతి రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్రావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగాధర్ ప్రవీణ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బోర్ల మంజూరుకు ప్రొసీడింగ్ పత్రాల అందజేత...

**–బోర్ల పనులకు శంకుస్థాపన...**
**–ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదర్శ యూత్ వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ ఎంపీ నిధుల ద్వారా నూతన బోర్ల మంజూరు చేయించి అందుకు సంబంధించిన ప్రెసిడెంట్ పత్రాలను గురువారం అందజేసిన వాటికి శంకుస్థాపన చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ కు బిజెపి మద్దతు

**–లేఖను అందజేసిన జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి**




గద్వాల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి):
గద్వాల జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ స్థలం విషయంలో న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు భారతీ జనతా పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి గురవారం బార్ అసోసియేషన్ అధ్యక్షలు ఆర్ రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి ఖాజా మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శి కొండాపూర్ షఫీవుల్లాలకు తమ మద్దతు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా న్యాయవాదులు చేస్తున్న నిరసనపై పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ తమతో చర్చించారన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల ఉన్న దృష్ట్యా డిల్లీలో ఉన్న డికె అరుణ న్యాయవాదులతో సమావేశం కాలేకపోతున్నారన్నారు. గద్వాల న్యాయవాదులు చేస్తున్న నిరసన సమంజసమైనదిగా తమ పార్టీ భావిస్తున్నదన్నారు. అదే సమయంలో న్యాయవాదులు, కక్షిదారుల రక్షణ, ప్రజల అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఈ నిరసనకు మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ పని సాధనకు గద్వాల బార్ అసోసియేషన్ చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు తమ పార్టీ మద్దతుగా నిలుస్తుందని రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బలిగేరా శివారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్బోటే, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చాకలి నరసింహులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, ఐటి సెల్ జిల్లా కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజే ప్రధాన కార్యదర్శి తరుణ్, ఒబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ అనిల్, నేతలు డిల్లీ వాల కృష్ణ, సాయి, శ్యామ్ సుందర్, లడ్డు రాజు, నిజాంకారి మురళిధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించే మండలానికి పేరు తీసుకోవాలి

**–ఎంపీడీవో విజయకుమార్**
**–ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు**



హనుమకొండ, డిసెంబర్ 12(వుదయం జిల్లా ప్రతినిధి) : సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి మండలానికి పేరు తీసుకోవాలని ఎలుకతుర్తి ఎంపీడీవో ఎన్. విజయకుమార్ తెలిపారు. ఎలకతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ స్కూల్లో మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా మండల స్థాయిలో 20 క్రీడాంశంల్లో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 17 నుంచి హనుమకొండలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఎంఈఓ సిహెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ గత మూడు రోజులుగా పండుగ వాతావరణంలో మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అబ్జర్వర్ పి.వెంకట్, కార్మెల్ పాఠశాల ప్రిన్సిపల్ లేజిల్, పీడీలు, పీఈటీలు తాళ్లపల్లి రాముడు, భోగి సుధాకర్, జి ప్రేమ్ ప్రసాద్, ధనలక్ష్మి, దివ్య, ఉషారాణి, కిరణ్ రావు, శ్రీకాంత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్డిఎఫ్ నిధుల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత...

**–అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టి పనులు ప్రారంభం...**
**–కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మేట్ పల్లి డిసెంబర్ 12 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూర్ గ్రామానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి విడుదలైన గ్రామ అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం హైమాస్ లైట్ సిసి రోడ్డు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేసి అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేడు హనుమాన్ దేవాలయం లో సామూహిక హనుమత్ వ్రతం..



నాగర్ కర్నూల్ డిసెంబర్ 12(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ సమీపంలో గల పురాతన హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఈనెల 13న శుక్రవారం నాడు ఉదయం 11గంటలకు సామూహిక హనుమత్ వ్రతం నిర్వహిస్తున్నట్లు గణేష్ బృందం అధ్యక్షులు ఎలిమె ఈశ్వరయ్య తెలిపారు. శివాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం ప్రత్యేక అభిషేకాలు,తమలపాత్ర ఆకు పూజ,అర్చనలు వేద మూర్తులైన బ్రాహ్మణులచే నిర్వహిస్తున్నట్లుతెలిపారు. శివాంజనేయ భజన మండలి వారిచే స్వామి వారిని కీర్తిస్తూ ప్రత్యేక భజనలు ఉన్నట్లు తెలిపారు. హనుమాన్ వ్రత కార్యక్రమానికి వచ్చిన భక్తుల పేరిటసంకల్పం చెప్పనున్నట్లు తెలిపారు. పాల్గొన్న ప్రతి భక్తుని చేత తమలపత్రంపై సింధూరంతో శ్రీరామ నామాలు వ్రాస్తూ ప్రత్యేక వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు వచ్చే సమయంలో పూలు, పండ్లు, టెంకాయ తమలపాత్రాలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు తోపాటు అన్న ప్రసాదం వసతి ఉన్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 9441303182 సెల్ నంబర్ లో సంప్రదించాలన్నారు.

# గుంటి పెరుమాండ్ల కళ్యాణం...



కోరుట్ల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి సమీపంలోని చెరువు కట్ట క్రింద వెలసిన అతిపురాతనమైన గుంటి పెరుమాండ్లు దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు చింత సునీల్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా స్వామి కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు ఉదయం పుణ్యాహ వాచానం గణపతి గౌరీ పూజ మూల విరాట్టుకు ఫల పంచామృత అభిషేకాలు అనంతరం ఉత్సవ మూర్తులకు కళ్యాణం నిర్వహించారు ఈకార్యక్రమంలో చింత సురేష్ అర్చకులు ఫణింద్ర శర్మ అరుణ్ శర్మ పితాంబర్ స్వామి ప్రసాద్ స్వామి బాలాజీ రావు శంకర్ శ్రీధర్ మహేష్ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

